
గ్లోబల్ హాస్పటల్స్ - ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక
కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన సామాజిక కథ

# ముంపు

తవ్వా ఓబుల్ రెడ్డి



"రేయ్... ఈరిగా... నిమ్మచెట్లకు మడవ కట్టి నేరుగా ఇంటికిరా... కూలోల్లు వచ్చాండరు... మిద్దె ఊడబెరకాల!" పంపుసెట్టు దగ్గర నుండీ కేకేసినాడు... రెడ్డేరు బాలిరెడ్డి.

మడవను పక్క పెడకు మళ్లిస్తున్న ఈరిగాడు రెడ్డేరు కేకతో ఒక్కసారిగా ఉలిక్కిపడినాడు. రెడ్డేరు ఇల్లు పీకడమంటే నట్టినడి ఊళ్లో పిడుగు పడినట్లనిపించింది ఈరిగాడికి. ఊరు విడిచి వెళ్తూ ఇప్పటికే సగం మంది ఇళ్లను పెరుక్కుని ఇంటి సామాన్లను రాళ్లను తరలించుకు పోయినా, రెడ్డేరు కూడా ఇల్లు పెరుకుతున్నాడంటే, ఊరి గుండెకాయ ఊడి పడినట్లనిపించింది.

"ఏమిరోయ్... సెప్పింది ఇనపడ్తాందా... లేదా?" మళ్లీ కేకేసినాడు రెడ్డేరు.

"ఆ.. ఆ... ఇనపడ్తాంది లేబ్బా... అట్టనే వచ్చాండ లేబ్బా..." సమాధానంగా కేకేసినాడు, ఈరిగాడు.

తెలుగుగంగ రిజర్వాయరు నిర్మాణం కారణంగా ఆ వూరితోపాటు మరో పదారు గ్రామాలను ప్రభుత్వం ముంపు ప్రాంతంగా ప్రకటించింది. ముంపు బాధితుల, భూములకు, ఇళ్లకు కొంత మేర నష్టపరిహారం కూడా చెల్లించింది. మట్టికోసం కాంట్రాక్టర్లు పొలాలను ప్రొక్లెయినర్లతో తవ్వేస్తూ ఉన్నారు. ఇళ్లూ పొలాలూ కళ్లెదుటే ధ్వంసం అవుతూ ఉండటం ఈరిగాడిని అయోమయానికి గురిచేస్తోంది.

బాలిరెడ్డికి ఆ పదారు పల్లెల్లో రెడ్డిరికం ఉండటంతో రెడ్డేరుగా పిలుస్తూ ఉంటారు. ఈరిగాడి వంశీయులు, రెడ్డేరింటి వూడిగలుగా తరతరాలుగా ఉంటున్నారు. పదేళ్ల వయసులో రెడ్డేరింట్లో ఎనుములు కాయడానికి చేరిన ఈరిగాడు, వయసు పెరిగేకొద్దీ సేద్యం, మడవతోపాటు అన్నిరకాల పనులు చేస్తూ వస్తున్నాడు.

ఈరిగాడికి భార్య, ఇద్దరు కొడుకులు. ఈరిగాడి భార్య లచ్చిమి రెడ్డేరు పొలాల్లోనే పనిచేస్తూ, తీరిక సమయాల్లో పొరకలూ, నులకతాళ్లూ చేసుకుని ఊళ్లోనే అమ్ముకుంటూ ఉంటుంది. ఊరి సమీపంలోని గరుగుభూముల్లో మాత్రమే దొరికే పొరక పుల్లలూ, కలబంద పట్టలే లచ్చిమికి ఆదరువు. లచ్చిమి నాయన తాళ్లు పేని, పొరక కట్టలు తయారు చేస్తూ ఉండగా చిన్నతనంలోనే లచ్చిమి కూడా ఆ పనిని నేర్చుకుంది. ఆ పనితనమే ఇప్పుడు కొంత ఆదాయానికి అవకాశంగా మారింది.

యాభై ఏళ్లు పైబడుతున్నా... రెడ్డేరుకు నమ్మినబంటుగానే పనిచేస్తున్నాడు ఈరిగాడు. రెడ్డేరు పనులమీద రోజుల తరబడి కడపలో ఉండిపోతే పొలం పనులన్నింటినీ ఈరిగాడే చూసుకుంటూ ఉంటాడు.

రోహిణీకార్తె ఎండలు విపరీతంగా కాస్తున్నాయి. దూరంగా కనిపిస్తున్న ఎత్తైన ఒంటిబోడు ఎండిన తుప్పలతో, రాళ్లు రప్పలతో దిసమొలగా కనిపిస్తోంది.

రాత్రి కాలిలో విరిగిన ముల్లు బాగా నొప్పి చేయడంతో ఆఖరి పెడకు మడవను తిప్పి ఉద్దిపైనున్న వేపచెట్టు నీడలో కూర్చుని పాదంలోని ముల్లును చూసుకున్నాడు. నీళ్లలో నానిన పాదంలోకి పిన్నీసు గుచ్చి ముల్లును బయటకు లాగినాడు. ముల్లుతోపాటు చిగురునుండి రక్తంకూడా వచ్చింది. మడవ పూర్తి కావడంతో ఊరిదారి పట్టినాడు, ఈరిగాడు.

ఊళ్లోకి అడుగుపెట్టగానే రెడ్డేరు ఇంటిముందు రెండు ట్రాక్టర్లు కనబడినాయి. కూలీలు ఇంటి కిటికీలను, వాకిళ్లను, పెరికివేస్తున్నారు. గచ్చుతో రంగరించి కట్టిన గోడలనుంచి తలుపులూ, కిటికీలు ఊడిరావడంలేదు. లోగడ కట్టిన ఇల్లు ఇప్పుడు ధ్వంసం అవుతోంది. ఇంటి సామాన్లకు అప్పట్లో నల్లమల అడవుల్లో టేకు, ఇనమద్ది లాంటి నాణ్యమైన కలపను వాడినారు. ఈరిగాడి నాయనే... కలపను నరికి ఎద్దుల బండ్లతో తోలినాడని, ఈరిగాడికి గుర్తుకు వచ్చింది. ఊటిపోయిన తోట మాదిరిగా కొంతసేపటికి మొండిగోడలతో మిగిలింది రెడ్డేరిల్లు. ఇంటి సామాన్లన్నింటినీ లెక్కించి, ట్రాక్టర్లకు ఎత్తించినాడు రెడ్డేరు.

"రిజర్వాయరుకు ఆర్నెల్లకు నీళ్లు ఇడుచ్చిరంట! భూములకూ, ఇళ్లకూ ఇంగా రావల్సిన నష్టపరిహారం ఎప్పుడిచ్చిరో... సోమీ...!" పక్కింటి మద్దారెడ్డి, రెడ్డేరుతో అనుమానంగా అడిగినారు.

గవుర్మెంట్ పనికాదోయ్... నాయాలా... ఇంగా రొన్నాళ్లు ఓపిక పట్టాల" తాపీగా చెప్పినాడు రెడ్డేరు.

ట్రాక్టర్లలోని సామాన్లను ఎక్కించిన ఈరిగాడు ఓ రకమైన ఉద్వేగానికి గురవుతున్నాడు.

"కోతకాగానే, మోటారు, పైపులూ గడ్డకు ఎక్కిచ్చి... చెట్లు నరికేచ్చే ... ఆడికి పని అయిపోతది!" మిగిలి ఉన్న పనిని ఈరిగాడికి గుర్తుచేసినాడు రెడ్డేరు.

నిమ్మతోటకు రావాల్సిన నష్టపరిహారం లక్షల్లోనే వచ్చింది. రెడ్డేరు ట్రాక్టరుపైకి ఎక్కినాడు. ఈరిగాడు కిందికి దిగినాడు. రెండు ట్రాక్టర్లూ నిండా సామాన్లతో భారంగా కడపకు కదిలినాయి. ఈరిగాడు కొంతసేపు వెళుతున్న ట్రాక్టర్ల వైపు చూస్తూ ఉండిపోయినాడు.

రెడ్డేరు భార్య, కొడుకులూ, నెలరోజుల కిందటే కడప చేరినారు. రెడ్డేరు వస్తూ పోతూ మిగిలి ఉన్న పనులను చూసుకుంటున్నాడు. కడపలో రెడ్డేరు కట్టిన పాలరాతి భవంతి లాంటి ఇంటిని, ఈ పదారుపల్లెల్లో ఎవరూ కట్టలేదని, కట్టలేరనీ గొప్పగా చెబుతూ ఉంటాడు ఈరిగాడు. చీకటి పడుతుండగా మాదిగిళ్లకు చేరినాడు.

రాటేబావి కాడనుండి దుమ్ములేపుకుంటూ పది పన్నెండు జీపులు వచ్చి మాదిగిళ్లలో ఆగినాయి. ఎన్నికల ప్రచారానికి మంత్రితోపాటు అధికార పార్టీ గణాలన్నీ ఆ వాహనాల్లో దిగినాయి. ఇళ్లలోని జనమంతా అక్కడ పోగైనారు. తమకు నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని ఆ ఇళ్లలోని వారు మంత్రిని కోరినారు. ఎన్నికల్లో అధికార పార్టీకి ఓట్లు వేస్తే ముంపువాసుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినాడు.

"ఇలాంటి హామీలు చాలాసార్లు చూసినాము. ఓట్లప్పుడు వచ్చారు... ఏదో ఒకటి చెప్పి ఓట్లు వేయించుకుంటారు... మళ్లా ఓట్లదాకా కనపడరు..." ఆవేశంగా అన్నాడు ఇళ్లలోని ఓ యువకుడు. "అలాంటిదేమీ లేదు... మీ సమస్యలను పరిష్కరించిన తర్వాతే మిమ్మల్ని మునక ప్రాంతం నుండి ఖాళీ చేయిస్తాము." సమాధానం చెప్పినాడు మంత్రి! భరోసా ఇస్తున్నట్టుగా!

"అట్లనేలే... సామీ! అంతా మీ దయ!" అంటూ ఇళ్లలోని వారు నమ్మకం వ్యక్తం చేయడంతో మంత్రిని ప్రశ్నించిన యువకుడిలో ఆవేశం చల్లారింది!

ఇంటికి వెళ్తూ... ఆగిన ఈరిగాడు ఈ తతంగాన్ని గమనించినాడు. మంత్రి వెంట వచ్చిన అనుచరులు ఊళ్లోని అంగట్లోకి దూరినారు. ఆ అంగడే ఆ ప్రాంతానికి మద్యం బెల్టు షాపు. ఖాళీ సీసాలు గుట్టగా పడినాయి. కొందరు కూల్‌డ్రింకులు, మరికొందరు గుట్కా ప్యాకెట్లు తీసుకున్నారు. ప్రచార కార్యక్రమం పూర్తికాగానే మంత్రితోపాటు అందరూ పక్క ఊరికి వాహనాల్లో వెళ్లిపోయినారు.

"ఒకప్పుడు ఈ ఊర్లు బాగుండె... రిజర్వాయరు కట్టినాక నీళ్లు రాలేదు గానీ... సారా సీసాలూ... గుట్కా ప్యాకెట్లు మాత్రం ఊళ్లను ముంచినాయి" అనుకుంటూ ఇంటికి చేరినాడు ఈరిగాడు. లచ్చిమి పొయ్యి మండిస్తూ దగ్గుతో మెలికలు తిరిగిపోతోంది. లచ్చిమిని బాధిస్తున్న దగ్గురోగాన్ని నయం చేయించడానికి ఈరిగాడికి తాహతు చాలడం లేదు. రెడ్డేరును అడిగితే ఒకసారి మాత్రం నూరు రూపాయల నోటు చేతిలోపెట్టి బాగు చేయించుకోమన్నాడు.

రిజర్వాయరు కట్టకు మట్టికోసం గరుగంతా తవ్వినారు. పరక పుల్లలూ, కలబంద పట్టలూ కరువైపోయినాయి. లచ్చిమికి పొరకలూ, నులక తాళ్లూ తయారుచేసుకునే అవకాశం పోయింది. ఈరిగాడితోపాటు లచ్చిమి కూడా రెడ్డేరు పనులకే పోతోంది. ఆలోచనల్లో పడిన ఈరిగాడు మంచం వంచుకుని కొట్టం ముందు వెల్లకిలా పడుకున్నాడు.

ఊరిపైన కురుస్తున్నట్టే... మాదిగిళ్లపైన కూడా ఎలాంటి తేడా లేకుండా వెన్నెల సమానంగా కురుస్తోంది. ఆటలు, పాటలతో పిల్లలు కేరింతలు కొడుతున్నారు. ఈరిగాడి కొడుకు చంద్రాయుడు కూడా అక్కడే ఆడుకుంటున్నాడు.

చిన్నప్పుడు తాను కూడా ఇలాగే వెన్నెల్లో ఆడుకుంటూంటే రెడ్డేరు నాయన పెద్ద రెడ్డేరు ఇళ్లకు వచ్చి ఎనుములకు మేపు వేయలేదని తిడుతూ, చెర్నాకోలతో కొట్టుకుంటూ తరుముకుపోయిన సంఘటన గుర్తుకువచ్చింది ఈరిగాడికి!

పిల్లల ఆటలు వెన్నెలకు మరింత శోభనిస్తున్నాయి.

"ఏహే... బర్రె... ఎండాకాలం... మరొక్క చుక్క... మజ్జిగ నీళ్లు... మజ్జిగ నీళ్లు...!" పదం పలుకుతూ ఆడుతున్నారు కొందరు.

"సుబ్బరాయుని పెళ్లి! చూసొద్దాం రాండి!!
ఆకులు వక్కలు తేండి! పంచి వజ్జాం రాండి!!
పిల్ల పేరేం పేరు?... మల్లె మొగ్గ!!
మొగుడి పేరేం పేరు? గడ్డపార" చేతులు పట్టుకుని తిరుగుతూ కిలకిలా నవ్వుతున్నారు.

పిల్లల పదాలతోపాటు, నారాయణస్వామి మఠం నుండి వినిపించే తత్వాలను వింటూ మంచంలో అలాగే కాసేపు పడుకుండిపోయినాడు ఈరిగాడు.

"ఊళ్లు ఎత్తిపోయి... పిల్లలు తలో దారినపోతే.... మళ్లా ఈ పదాలు ఎక్కడ జమ అయితాయో...?"


TWO BED ROOM INDEPENDENT HOUSES
in fully developed area at
Vijaya Durga Nagar, Balapur Main Road
for Just Rs. 2,99,000/- only
Just 9 kms from heart of the City Koti.
Clear Title, 100% Vaastu,
Booking amount Rs. 10,000/- only.
Now pay only 10% of your Building Cost and avail 90% as loan.
We arrange loans in 3 days
Monthly Instalment Rs. 2600/- only
* Conditions Apply
Avail COLOR T.V on each Booking
MANSANI CONSTRUCTIONS
Opp: K.Y.R.GARDENS, KARMANGHAT, SAGAR ROAD, HYD.
24097722, 55583425, 55706212, 56644512.

సందేహం కలిగింది ఈరిగాడికి!

ఆటలు అయిపోగానే పిల్లలు ఇళ్లకు వెళ్లిపోయినారు. చంద్రాయుడు, నాయన మంచం వద్దకు చేరినాడు!

"బేరీన... ఇంత బువ్వ పెట్టే...! ఆకలైపోతాంది!!" కొడుకును దగ్గరికి తీసుకుంటూ ఇంట్లోకి కేకేసినాడు, ఈరిగాడు!

"ఒరే... సెన్నుగా... రెడ్డేరింటికీ మనకి ఋణం తీరిపోతాంది.... రా!" కొడుకును కౌగలించుకుంటూ బాధగా అన్నాడు ఈరిగాడు!

"ఏమి... నాయునా?" అమాయకంగా ప్రశ్నించినాడు, చంద్రాయుడు.

"మన రెడ్డేరు ఇల్లు కూడా ఊడబెరికిండు! సామాన్లను కూడా కడపకు చేర్చినాడు" ఈరిగాడు బాధగా చెప్పినాడు.

"ఈ చేలూ... నిమ్మతోట... ఇయన్నీ ఇంగ మనకేనా...?" మెరుస్తున్న కళ్లతో, ఆత్రుతగా అడిగినాడు చంద్రాయుడు.

"మనం గుడకా... ఇల్లు ఖాళీచేయాలంట!" కొడుక్కు చెప్పినాడు ఈరిగాడు!

చంద్రాయుడు మౌనం వహించినాడు.

"భూములు... తోటలూ ఏమీ ఉండవురా... గవుర్మెంటోళ్లు రెడ్డేరుకూ... రైతులకు లెక్క కూడా ఇచ్చినారు" కొడుక్కు వివరించినాడు, ఈరిగాడు!

"అయితే మన కలబంద పాదలకూ... పొరకపుల్లల చేనికి లెక్క ఇయ్య లేదా?"

"అయి బంజరు భూములంటరా.. మనయిగాదు.." అంటూ సమాధానమిచ్చిన ఈరిగాడు కొడుకు ప్రశ్నకు మళ్లీ ఒకసారి ఆలోచనలో పడినాడు.

"నిజమే...! రైతులు పంటలు పండించే భూములకు లెక్క ఇచ్చి... తరతరాలుగా కలబందనారు.. పొరకపుల్లలు ఇచ్చే భూమిని తాము, నమ్ముకుంటూ బతికినప్పుడు... ఆ బతుకుతెరువు పోగొట్టుకుంటే లెక్క ఇయ్యకపోవడం అన్యాయమే!" ఈరిగాడిలో బాధ ఆవరించింది.

"రెక్కలకట్టం చేసి చేసి ఇట్ట రోగాలతో చావాల్సిందే... మనకు లెక్క ఎవరిచ్చురు? బువ్వతిని పడుకుందుర్రార్రి" లచ్చిమి జోక్యం చేసుకుంటూ ఇద్దరినీ లోపలికి పిలిచింది.

చంద్రాయుడు ఊరిబడిలో ఐదవ తరగతి వరకు చదివినాడు. చదివినాడు అనడం కంటే వాడిపేరు ఐదవ తరగతిదాకా ఎక్కి వచ్చింది అని చెబితేనే బాగుంటుంది. తరువాత రెండేళ్లుగా చంద్రాయుడు లచ్చిమికి నులక పేనడంలో సాయంగా ఉంటూ వస్తున్నాడు. ఇప్పుడైతే మధ్యాహ్నం భోజనం పెడుతున్నారు గానీ... రెండేళ్లదాకా బడికి పోవాలంటే మాదిగల పిల్లలకు ఎన్ని ఇబ్బందులో...! ఊళ్లో రైతుల పిల్లలందరూ ఇళ్లకుపోయి బువ్వో... సంగటో తిని ఎక్కాలు రాసుకుని బడికి వస్తారు. మాదిగిల్ల పిల్లలు మాత్రం ఎవరి అమ్మ ఏ రైతుకు కూలికి పోయిందో కనుక్కుని అక్కడికి వెళ్లి సంగటి పెట్టించుకుని తిని రావాలి. సంగటి పెట్టకపోతే ఎండగాలాలి. మాసిన గుడ్డలు రేవుకు వేసుకుపోయి వేస్తేగాని చాకలోల్లు ఉతికిపెట్టరు. అందువల్లే చంద్రాయుడిని చదువు చట్టబండలే అయ్యింది. పెద్దకొడుకైతే దేశం పట్టుకొని పోయినాడు... పెద్దోని జత వాడైన రెడ్డేరు కొడుకుకు మాత్రం భూములకు నష్టపరిహారంగా తెలుగుగంగలో ఉద్యోగం ఇచ్చినారు.



తెల్లవారింది.

ఊళ్లోకి నడిచినాడు ఈరిగాడు. కిటికీలు తలుపులూ పెకలించడంతో చెల్లాచెదురైన రెడ్డేరింటిగోడ రాళ్లను సర్దిపెడుతున్నాడు.

పొద్దు నాలుగు బారలు పైకెక్కింది.

మతంవైపు నుండీ వచ్చిన రెండు జీపులు సరిగ్గా రచ్చబండ దగ్గర ఆగినాయి. ఒక ఆఫీసరు, కొందరు ఉద్యోగులు జీపుల్లోంచి దిగినారు. వేపచెట్టు నీడలో మంచాలు వంచి, వాటిపై దుప్పట్లు పరిచినారు గ్రామస్తులు. ఆఫీసరు అందర్నీ పలుకరించి, ఒక మంచంమీద కూర్చుని దఫేదారుని పిలిచి నోటీసును చదవమన్నారు.

"ఇందుమూలముగా యావన్మందికీ తెలియజెప్పేదేమంటే... రిజర్వాయరుకింద ఇళ్లూ... భూములు కోల్పోయిన వారికి రావాల్సిన మిగిలిన నష్టపరిహారాన్ని ప్రభుత్వం వారు త్వరలోనే చెల్లిస్తారు. అందువల్ల ముందుగా ఊళ్లు ఖాళీచేయాలి. మొండిగా మిగిలిన భూముల్లో పంటలు సాగుచేస్తూ ఇక్కడే ఉంటే... ప్రభుత్వం అంగీకరించదు. పునరావాసం కింద స్థలాలు చూపిన చోట్లకు అందరూ వెళ్లిపోవాలని కలెక్టరుగారి ఉత్తర్వు."

రచ్చబండ దగ్గర గ్రామస్తులు నోటీసును శ్రద్ధగా విన్నారు.

"భూములకు... ఇళ్లకు నష్టపరిహారం తక్కువ ఇచ్చినారని... కోర్టులో వాజ్యం చేసినాం గదా... సార్! ఓట్లకు వచ్చిన మంత్రులూ.. నాయకులూ.. పదేళ్లనుంచీ ఇదుగో నష్టపరిహారం... అవిగో ఉద్యోగాలు అంటున్నారు. నిన్ననే మంత్రి వచ్చి నష్టపరిహారం ఇచ్చేంతవరకూ ఊళ్లు ఖాళీ చేయించేది లేదని చెప్పినాడు. ఇప్పుడు మీరేమో... వెంటనే ఊళ్లు వదిలి వెళ్లిపోవాలంటున్నారు." ఆవేశంగా ప్రశ్నించినాడు నారాయణ అనే రైతు.

"మీరేం భయపడాల్సిన పనిలేదు. రాజకీయ నాయకులు ఏమి చెప్పి పోయినారో ... మాకు అనవసరం... కలెక్టర్ ఉత్తర్వు అమలు చేయడం మా డ్యూటీ..." ఆఫీసర్ చెప్పినాడు.

"మాదిగిల్లలో పదేళ్ల కిందట ఇంటికి నష్టపరిహారంగా వెయ్యి రూపాయలే ఇచ్చినారు. పప్పులు... బొరుగులు మాదిరి ఆ లెక్కను ఇచ్చిన రెండు, మూణ్నాళ్లకే ముగించుకున్నారు. ఇప్పుడు ఊళ్లు విడిచిపోయి... ఏం తిని బతుకుతారు సార్?!" నారాయణ ఆఫీసరును మళ్లీ ప్రశ్నించినాడు.

ఆఫీసరు తలను పైకి కిందికి ఊపినాడు... కానీ నారాయణ ప్రశ్నకు సమాధానం చెప్పలేదు!

జనంతోపాటు ఈరిగాడు కూడా వాళ్ల మాటలను శ్రద్ధగా వింటూ వున్నాడు. కొందరు మాదిగలు ఆఫీసరు ఎదుట నోరు విప్పి తమ సమస్యలను చెప్పుకుంటున్నారు. ఈరిగాడు కూడా ఆఫీసరుకు దగ్గరగా వెళ్లి నిలబడినాడు.

"మాదిగోళ్లం సామీ... భూములూ బుట్టలు లేనోళ్లం... మా ఇంటిదీ.. మేమూ రెడ్డేరింటిని .. గరుగుచేలను నమ్ముకుని కష్టం చేసుకుంటూ... పొరకలూ .. నులక తాళ్లూ వేసుకుని బతుకు తాన్నేం సామీ... ఇప్పుడు ఏదన్నా సాయం చేయి మారాజా!" రెండు చేతులెత్తి నమస్కరిస్తూ ఆఫీసరును అడిగినాడు ఈరిగాడు.

"నీ పేరేమి?" ప్రశ్నించినాడు ఆఫీసరు.

"ఈరిగాడు... సామీ"

"ఈరి ... గాడేంటి? వీరయ్య అని చెప్పలేవా?"

## సూట్ సరిపోతుందా?

*ఎస్. కుమార్స్ వారు మరో మూడేళ్ల పాటు తమ రీడ్ అండ్ టేలర్స్ సూటింగులకు బిగ్ బీ అమితాభ్ బచ్చన్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేసుకున్నారట. అందుకని వారు అమిత్‌జీకి దాదాపు 40 సూట్లు కుట్టించి మరీ బహూకరించారట. వాటిని ఆయన ధరించి వారి కమర్షియల్ ప్లస్ పబ్లిక్ మీటింగుల్లో ప్రదర్శించాల్సి వుంటుంది. అందుకనేనేమో అమితాభ్ ఇటీవలే టూ సీటర్ మెర్సిడిస్ కారు కొనుక్కున్నది!*

మందలింపుగా అన్నాడు, ఆఫీసరు.

"అంతటోళ్లం కాదులే... సోమీ" తలగీరుకుంటూ వినయంగా చెప్పినాడు ఈరిగాడు.

"సరే...! ఏం పని చేస్తుంటావ్?"

"రెడ్డేరింటి మాదిగోన్ని... సోమీ... మా అబ్బబ్బ తరం నుంచీ రెడ్డేరింటినే నమ్ముకుని బతుకుతాన్నేం సోమీ...!"

"మీ అబ్బకు ఏమైనా ఆస్థి ఉండేదా?"

"ఏమి లేదు సోమీ... ఇళ్లల్లో ఇంత బోదకొట్టం తప్ప...!"

"సరే... తర్వాత మీ నాయనైనా.. సంపాదించినాడా?"

"ఏం... లేదు సోమీ... మాయబ్బ ఉండిచ్చిపోయిన కొట్టాన్ని... నాకు ఇచ్చిపోయినాడు.. సోమీ!"

"మరి నీవైనా... ఏం సంపాదించుకోలేదా?"

"అచ్చే... ఏం లేదు సోమీ...! దానికి దగ్గురోగం! ఒ కొడుకు మిగిలినాడు... మారాజా..!"

ఆఫీసరుతో ఈరిగాడి సంభాషణ అందరూ వింటున్నారు.

"మీ రెడ్డేరు అబ్బకు... ఆ రోజుల్లో ఎంత ఆస్థి ఉండేది?" ఆఫీసరు మళ్లీ ఈరిగాడిని ప్రశ్నించినాడు.

"అప్పట్లో ఇరవై ఎకరాల భూమి... రెండు కాండ్ల ఎద్దులూ... ఒక మిద్దె... నాకు మతికి రానప్పటినుంచే ఉంది నయ్.. సోమీ..!"

"తర్వాత.... మీ రెడ్డేరు నాయన ఎంత సంపాదించాడు?"

"అరవై ఎకరాల భూమి... నాలుగు మిద్దెలూ... నాలుగు కాండ్ల ఎద్దులు... ముప్పై, నలభై ఎనుములు ఉండినయ్... సోమీ...! పేడ దిబ్బలోని ఎరువు తోలడానికే వారం రోజులు పడ్తాండె...! పిల్లప్పుడు ఆ ఎనుములు నేనే మేపకచ్చాంటి మారాజా...!"

"ఇప్పుడు మీ రెడ్డేరుకు ఎంత ఆస్థి ఉంటుందో?"

"తెలుగు గంగోళ్లు నూరు ఎకరాలు లెక్క ఇచ్చినారు... రెండు ట్రాక్టర్లు... కడపలో నాలుగు మిద్దెలూ... దూకాణాలు... ఏంటిమో... శానా ఉండయ్.. సోమీ!" రెడ్డేరు ఆస్తి గురించి ఈరిగాడు గర్వంగా చెప్పినాడు. రెడ్డేరు ఆశ్చర్యంగా విన్నాడు.

"అంటే మీ... అబ్బ... మీ నాయన... నువ్వూ... మీ వాళ్లూ... రెక్కలు ముక్కలు చేసుకుంటూ ... ఏళ్ల తరబడి కష్టం చేసినా... మీకు మిగిలింది... ఒక బోదకొట్టం మాత్రమే! మీ రెడ్డేరెంత ఆస్థి మాత్రం రెండు... మూడింతలు పెరిగిపోయింది" ఆఫీసరు విశ్లేషణను కొంత ఉలికిపాటుకు గురైనాడు ఈరిగాడు.

"మీ రెడ్డేరుకు ప్రభుత్వం చెల్లించిన లక్షలాది రూపాయల నష్టపరిహారంలో... మీ తరతరాల కష్టం లేదా?" ఈరిగాడిని సూటిగా ప్రశ్నించినాడు, ఆఫీసరు.

ఈరిగాడి ముఖం రంగులు మారింది. మౌనంగా తల గీరుకుంటూ నిలబడినాడు.

"మీ అబ్బబ్బలూ... మీ నాయనా... నువ్వూ... నీ పెళ్లామూ... రెడ్డేరింటికోసం సచ్చి దొరుగాలమైనారు... రెడ్డేరేమో... లక్షలు మూటగట్టుకుని పోయినాడు... కడపకు పోయి రెడ్డేరు ఆస్థిలో భాగం అడుగుపో... ఆ సారును అడుగుతే... ఏమొచ్చది" రెడ్డేరంటే గిట్టని వారెవరో గుంపులోనుంచి కేకవేసినారు.

"లోగడ కాలం నుంచే మేం మునిగిపోతూ వచ్చినాము... ఊళ్లు ఇంగా మునిగిపోలేదు...!" ఏదో విషయం బోధపడినట్లుగా ఆలోచనల్లో పడినాడు... ఈరిగాడు..! ■


# కిడ్నీ ఎలర్ట్!

ఆరోగ్యవంతమైన మూత్రపిండాలు (కిడ్నీలు) మీకు ఎంతో అవసరం!

**కిడ్నీ పాడైపోవడానికి కారణాలు?**

- షుగర్ వ్యాధి (డయాబిటీస్)
- అధిక రక్తపోటు
- వ్యాధికారక క్రిములు (ఇన్‌ఫెక్షన్స్)
- కిడ్నీలో రాళ్లు

**ఇది ఎంత ప్రమాదకరం?**

- సరిచేయలేనంతగా కిడ్నీ వైఫల్యం
- డయాలిసిస్ / కిడ్నీ మార్పిడి అవసరం
- చికిత్స పొందకపోతే కోమా/ మరణం

**వీటిని అరికట్టేందుకు మార్గాలు ఏమిటి?**

- డయాబిటీస్, రక్తపోటు అదుపు చేసుకోవడం
- ఆహారంలో మార్పులు
- నెఫ్రాలజిస్టు / యూరాలజిస్టును సంప్రదించడం




## అయితే! తక్షణమే నెఫ్రాలజిస్టు / యూరాలజిస్టును సంప్రదించండి!

EMERGENCY 24 SERVICE

**ఎన్నో ప్రత్యేకతలు కలిగినది గ్లోబల్ హాస్పిటల్**

- అత్యున్నత శిక్షణపొందిన నెఫ్రాలజిస్టులు / యూరాలజిస్టులు
- హిమొడయాలిసిస్ మరియు సి.ఎ.పి.డి. సౌకర్యాలు
- కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు అనువైన సదుపాయాలు
- టి.యు. ఆర్.పి.సి.ఎన్.ఎల్, యు.ఆర్.ఎస్. ఎల్ లాంటి అన్నిరకాల యూరాలజీ శస్త్రచికిత్సలు చేసే సదుపాయం అందుబాటు.

**కిడ్నీ చెకప్‌లో చేసే పరీక్షలు**

- యూరియా, క్రియాటినిన్, బ్లడ్ షుగర్ పరీక్షలు
- సీరం ఎలక్ట్రోలైట్స్, పూర్తి రక్త పరీక్ష (సిబిపి)
- మూత్ర పరీక్ష (మైక్రోస్కోపిక్)
- అబ్డోమినల్ అల్ట్రాసౌండ్
- నెఫ్రాలజిస్టు / యూరాలజిస్టుతో సంప్రదింపులు

EXCELLENCE THROUGH TEAM WORK

సంప్రదించండి ఫోన్ : 23234567

అవయవాల మార్పిడి శస్త్రచికిత్సలకోసం ప్రత్యేకంగా దేశంలోనే ప్రప్రథమంగా ఏర్పాటైన గ్లోబల్ హాస్పిటల్స్ ఇప్పటికే కాలేయం, మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు ఎన్నో విజయవంతంగా చేసింది.

గుర్తింపు: ఇ.ఎస్.ఐ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎ.పి. ట్రాన్స్‌కో, ఎఫ్.సి.ఐ ఎ.పి.జెన్ కో, సి.పి.డి.సి.ఎల్, బి.డి.ఎల్, ఎన్.ఎం.డి.సి

గ్లోబల్ హాస్పిటల్స్
అత్యున్నత వైద్య సేవల కోసం సమిష్టి కృషి

సి.జి.హెచ్.ఎస్, ఆరోగ్య భద్రత, దక్షిణమధ్య రైల్వే, ఎన్.టి.పి.సి, సింగరేణి కాలరీస్ మరెన్నో ప్రముఖ సంస్థలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజి, లివర్ డిసీజస్, రీనల్ డిసీజస్, ల్యాప్రోస్కోపిక్ సర్జరీ, కోలోరెక్టల్ సర్జరీ, ఆంకాలజీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ అండ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్

లకడీకాపూల్, హైదరాబాద్ - 500 004 ఫోన్: 040 - 23244444 (10 లైన్లు) ఫ్యాక్స్ : 23244455 వెబ్ సైట్ : www.theglobalhospital.com

TIME & SPACE